మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందించాలి:జడ్పీ ఛైర్మన్, కలెక్టర్, ఎమ్మెల్యేల పిలుపు

గద్వాలప్రతినిధి,ఆగస్టు09 ప్రభాతవార్త:జిల్లాలో ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందించేలా స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఇంటింటా పండగ వాతావరణంలో జరుపుకోవాలని, 75వ భారత స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య, జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో భారత స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమానికి సంబంధించి జాతీయ జెండాలు, ఫ్లెక్సీలు ప్రారంభించి జిల్లాలో ప్రతి ఇంటికి జాతీయ జెండాలు చేరేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఏర్పాటు చేసుకోవాలని, గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ, మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారులచే పంపిణీ చేస్తున్నట్లు, జెండా పంపిణీ సమయంలో నిబంధనలు పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో 31వ వార్డు నల్లకుంటలో ఇంటింటికి వెళ్లి జెండాలను పంపిణీ చేశారు. జిల్లాలో శ్రీనివాస్ థియేటర్‌కు వెళ్లి అక్కడ పిల్లలు ఎంత మంది వచ్చారు, సినిమా అయిన తర్వాత వారికి పండ్లు పంపిణీ చేసి సురక్షితంగా వాహనాలలో తీసుకెళ్లి వారి ఇండ్లకు చేర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జడ్పీ వైస్ ఛైర్మన్ సరోజమ్మ, మార్కెట్ యార్డు ఛైర్మన్ రామేశ్వరమ్మ, కెటిదొడ్డి జడ్పీటిసి రాజశేఖర్, జడ్పీ సీఈఓ విజయనాయక్, డిఆర్‌డిఓ నాగేంద్రం, డిపిఓ శ్యాంసుందర్, ఆర్టీఏ పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలన్ని దీర్ఘ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రారంభించినవే..

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,ఆగష్టు 09 ప్రభాతవార్త: కేసీఆర్ అమలు చేస్తున్న ప్రతి పథకం తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రారంభించనవేనని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు . మంగళవారం వనపర్తి నియోజకవర్గంలోని 100 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్,మరో 253 మందికి సీఎం సహాయనిధి చెక్కులను రూ.70లక్షల81వేలు సీఎం సహాయనిధి పథకం కింద, 100 మందికి రూ.1కోటి11 వేల 6వందల సహాయం అందజేశామని మంత్రి తెలిపారు . ఆదర్శవంతమైన పథకాలలో కళ్యాణలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డ పెళ్లి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.లక్ష116 లు సహాయం అందిస్తున్నారని సామాజిక ప్రయోజనాల కోసం ఆర్థిక చేయూత అందిచడం మూలంగా ఎలాంటి ఫలితాలను ఇస్తుందో కళ్యాణ లక్ష్మి పథకం అని తెలిపారు . ఈ పథకం అర్హులకు ఒక వయస్సు నిర్దారించడం ద్వారా వందల ఏళ్లుగా వస్తున్న దురాచారానికి బాల్య వివాహాలకు ఈ పథకం అడ్డుకట్ట వేసిందని అన్నారు . ఇతర రాష్ట్రాలు దీనిని ఆదర్శంగా తీసుకోవాలని ఇది ఎంతో సంతృప్తిని ఇచ్చిన పథకం అని ఆనందం వ్యక్తం చేశారు . కేసీఆర్ ప్రవేశపెట్టిన ఆసరా పించన్లు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ వంటి ఏ సంక్షేమ పథకం కూడా కరోనా విపత్తుల్లోనూ కేంద్రం అడ్డంకులు సృష్టించిన నిలిపి వేయకుండా కొనసాగిన పథకాలని తెలిపారు . చెక్కులు పంపిణీ చేసిన ప్రతి సారీ 8 ఏళ్లుగా సమభావన రావాలని ఐక్యమత్యం పెంపొందించాలని సహపంక్తి భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు . అనంతరం లబ్దిదారులకు ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

లబ్దిదారులతో అల్పాహారం సేవిస్తున్న మంత్రి

దేవరకద్ర మండలంలో ఈటెల రాజేందర్ సుడిగాలి పర్యటన

దేవరకద్రరూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో మంగళవారం బిజేపి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సుడిగాలి పర్యటన జరిపారు. ప్రజాగోస-బిజేపి భరోసా కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ పర్యటన జరిపారు. దేవరకద్ర మండలం గూరకొండ గ్రామంనుండి బిజేపి రాష్ట్ర నాయకుడు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో ప్రారంభమైన ఈటెల రాజేందర్ సుడిగాలి పర్యటన నాగారం,అడవిఅజిలాపూర్, గద్దెగూడెం,లక్ష్మీపల్లి,బస్వాయపల్లి,జీన్గరాల,డోకూర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బిజేపి నాయకులు,కార్యకర్తలు ఈటెల రాజేందర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిజేపిలో చేరినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఈటెల రాజేందర్ ప్రసంగించారు. టీఆర్ ఎస్ ప్రభుత్వ పనితీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకుడు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి,జిల్లా నాయకులు సుదర్శన్‌రెడ్డి,ఎగ్గని నరసింహ్ములు,రాజవర్ధన్‌రెడ్డి,నంబిరాజు మండల నాయకులు కొండ అంజన్‌కుమార్‌రెడ్డి,నరేశ్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఈటల రాజేందర్

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం...

కల్వకుర్తి,ఆగస్టు 09, ప్రభాతవార్త:పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తికి చెందిన ఎం.అచలకు మంజూరైన రూ.56వేలు, ఆమనగల్లుకు చెందిన వసుంధరకు మంజూరైన రూ.60వేలు, జక్రియాబేగంకు మంజూరైన రూ.27వేలు, తాండ్ర కొమురయ్యకు మంజూరైన రూ.14వేలు, మైసయ్యకు మంజూరైన రూ.17.500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ మనిషి కాదు... మహాశక్తి అని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం గానుగుమర్ల గ్రామ పంచాయతీలోని పోచమ్మగడ్డ తాండకు చెందిన జర్పుల దేవికి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యాక్రమంలో ఆయా మండలాల నాయకులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ

75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

-ఎస్పీ కె. మనోహర్ -ఫ్రీడం రన్‌లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా ఎస్పీ కె. మనోహర్ తెలిపారు. స్వతంత్ర సమరయోధులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో ప్రగతి పయనం కొనసాగించాలని ముఖ్యమంత్రి పిలుపునివ్వడం జరిగిందన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను తేది 08.08.22 నుండి 22.08.22 వరకు జరుపుకోవాలన్నారు. ఈ వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 11వ తేదీన ఫ్రీడం రన్ పోలీస్ శాఖ, ఇతర శాఖల సమన్వయంతో నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణ స్థానిక సంస్థలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఫ్రీడమ్ రన్‌లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన జాతీయ సమైక్యతను చాటాలని కోరారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన ఉదయం 11 గం.లకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు/పట్టణ స్థానిక సంస్థలలోని ముఖ్యమైన కూడళ్లలో, బహిరంగ క్రీడా ప్రాంగణాలలో అన్ని శాఖల సమన్వయంతో ఏకకాలంలో సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజలు ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్ పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి చాటాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

భూత్పూర్ ఇక ఆరులైన్ల హైవే..!!

భూత్పూర్,ఆగస్టు9, ప్రభాతవార్త : నాలుగులైన్ల భూత్పూర్ హైవే ఇక నుంచి ఆరులైన్ల హైవే కానుంది.హైదరాబాద్-బెంగళూరు 44వ నాలుగులైన్ల జాతీయరహదారిని ఆరులైన్ల రహదారిని చేస్తున్నారు. ఇందుకు సంబంధించి నిధులు కూడా మంజూరైనట్లు తెలుస్తోంది.ఈక్రమంలో దేవరకద్ర నియోజకవర్గంలో దాదాపు 70కిలోమీటర్ల మేర జాతీయరహదారి ఆవరించి ఉంది. నియోజకవర్గంలోని భూత్పూర్ నుంచి కొత్తకోట నాటవెల్లి వరకు దాదాపు 70కిలోమీటర్లు వరకు ఆరులైన్ల రహదారి విస్తరణ జరగగనుంది.ఇందుకు సంబంధించి సంబంధిత నేషనల్ హైవే తెలంగాణ రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్‌తో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.రహదారి విస్తరణలో ఇప్పుడున్న డీపీఆర్‌లో ఎక్కడెక్కడా అండర్‌పాస్‌లు,బ్రిడ్జిలుంటాయో వీటితో సబ్‌వేలు వంటివి నిర్మాణాలు చేపడతారోనని అధికారులతో ఎమ్మెల్యే ఆరా తీశారు.నాలుగులైన్ల రహదారిపై వాహనచోదకుల అతివేగం,నిర్లక్ష్యం వల్ల అక్కడక్కడా కొన్ని ప్రమాద సంఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం నాలుగులైన్ల స్థానంలో ఆరులైన్ల జాతీయ రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.

స్వాతంత్ర్య పోరాటం స్ఫూర్తితో తెలంగాణ...

- ప్రతి ఇంటిమీద జాతీయ జెండా ఎగరాలి
- తెలంగాణలో మన సొంత జెండాలు
- స్వాతంత్ర్యం అంటే ఉద్యోగ, ఉపాధి అని నిరూపించిన తెలంగాణ
- స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు09 ప్రభాతవార్త:దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రతి ఇంటిమీద జాతీయ జెండాను ఎగురవేయడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ ఎవిడి సినిమా థియేటర్‌లో విద్యార్థుల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధి సినిమా ప్రదర్శనను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సినిమా తిలకించారు. అనంతరం మోనప్పగుట్టలో ఉన్న జ్ఞానభారతి ఉన్నత పాఠశాల వద్ద ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి జెండాలు అందించారు. దారికి ఇరువైపులా ఉన్న విద్యార్థులకు జెండాలను అందించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ప్రతిఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటం మనం చూడలేదని కాని అదే స్ఫూర్తితో కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ పోరాటం చూశామని తెలిపారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద జనాభా ఉన్న మనదేశం ప్రపంచంలోనే సూపర్ పవర్ అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నప్పటి నుంచే ప్రతి ఒక్కరిలో జాతీయ భావన పెంపొందించుకోవాలన్నారు. కులం, మతం పేరిట కొందరు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో దేవం మరింత ముందుకు సాగాలన్నారు. పేదరికం లేని దేశంగా అవతరిస్తేనే స్వాతంత్ర్య పోరాట యోధులకు మనమిచ్చే ఘనమైన నివాళి అని మంత్రి పేర్కొన్నారు. అహింసాయుత పోరాటం ద్వారా స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడిని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి కోరారు. తెలంగాణలో మన నేత కార్మికులు తయారు చేసిన సొంత జెండాలు ప్రతి ఇంటికి అందించడం గర్వంగా ఉందన్నారు. మన రాష్ట్రంతో పాటు 22 రాష్ట్రాలకు కూడా తెలంగాణలో నేసిన జెండాలనే అందించడంతో ఎంతో సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇంటింటికి జెండా వెళ్లాలని అందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని కోరారు. విద్యార్థులు, యువత ప్రజలంతా జాతీయ భావనను పెంపొందించుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావు, ఎస్పీ వెంకటేశ్వర్లు, అడిషనల్ కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్, సీతారామారావు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, డిసిసి వైస్ ఛైర్మన్ కోరమోని వెంకటయ్య, ప్రముఖ్ న్యాయవాది ప్రతాప్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖాధికారి రవిందర్, డిఎస్పీ మహేష్, స్థానిక కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్, పిఆర్‌టియు నాయకుడు నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాలను పంపిణీ చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

విద్యార్థినిలతో కలిసి గాంధి చిత్రాన్ని తిలకిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్‌లో చేరికలు..

- దేశభక్తిని పెంపొందించుకోవాలి - మొహర్రం త్యాగానికి, సహనానికి ప్రతీక - జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల,ఆగస్టు 09 ప్రభాతవార్త : టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు నచ్చి వివిధ పార్టీల నాయకులు తమ పార్టీలో చేరుతున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీకి చెందిన కుర్వ శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చాకలి వెంకటయ్య, యాదయ్య,కోలతిరుమలయ్య,శ్రీను,వడ్డె రాము,నర్సింలు,విష్ణు,బిజెపి పార్టీకి చెందిన భాగ్య రాజ్, బ్రహ్మచారి, చంద్రశేఖర్ చారి ఇతర నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి...బాల్యం నుండే దేశభక్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జడ్చర్లలోని దేవి సినిమా థియేటర్‌లో పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గాంధి చిత్రాన్ని వీక్షించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలకు జాతీయ పతాకాలను అందజేశారు.

త్యాగానికి, సహనానికి మొహరం ప్రతీక... త్యాగానికి, సహనానికి మొహరం పర్వదినం ప్రతీక అని ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్, వాడ్యాల గ్రామాలు, బాదేపల్లి పట్టణంలో నిర్వహించిన పీర్ల పండుగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు, హిందువులు కలిసి పీర్ల ఊరేగింపు నిర్వహించడం మత సామరస్యానికి ప్రతీకని అన్నారు. ఈసందర్భంగా ప్రజలకు మొహరం పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రణీల్ చందర్, పార్టీ అధ్యక్షులు రఘుపతిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జాతీయ పతాకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులతో కలిసి సినిమా చూస్తున్న ఎమ్మెల్యే

ఇమామ్ హుస్సేన్ పీర్లను దర్శించుకున్న మంత్రి

వనపర్తి ప్రతినిధి,ఆగష్టు 09 ప్రభాతవార్త: పీర్ల పండుగ సందర్భంగా ప్రసిద్ధిగాంచిన వనపర్తి పట్టణంలోని ఇమామ్ హుస్సేన్ పీర్ల గుట్టలో పీర్లను దర్శించుకున్న వ్యవసాయశాఖ మంత్రి . చారిత్రాత్మక పీర్ల గుట్టలోని పీర్ల పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మంత్రి నిరంజన్ రెడ్డి . తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుండాలని రాష్ట్ర ప్రజలు, వనపర్తి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ప్రార్థించారు . పీర్ల గుట్టపై భక్తుల సౌకర్యార్థం షెడ్డు, మంచి నీటి సౌకర్యం, వజు ఖాన, లైట్లు, మూత్రశాలల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రికి విన్నవించడంపై మంత్రి స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు . పీర్ల గుట్టలో ముక్తావళి మంత్రిని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్‌ను మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్ ను శాలువా పూలమాలతో సన్మానించారు . కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు ఉంగుళం తిరుమల్, ఎల్ఐసి కృష్ణ, కౌన్సిలర్లు బండారు కృష్ణ, నక్క రాములు యాదవ్, కంచె రవి, జోహెబ్, జబ్బార్, జహంగీర్, షేక్ జహంగీర్, హైదర్, మన్సూర్ తదితరులు ఉన్నారు .

ఇమామ్ పీర్లను దర్శించుకున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాలు..

- గణేష్ చవితిలోపు గణేష్ భవన్ నిర్మించాలి
- ఉత్సవాలకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం
- గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 09 ప్రభాతవార్త : ఈ ఏడాది గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణం నడిబొడ్డున ఆర్డీఓ కార్యాలయం పక్కనే నిర్మిస్తున్న గణేష్ భవన్‌ను గణేష్ చవితిలోపు పూర్తిచేసి ఉత్సవాలకు సిద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ వినాయక ఉత్సవాల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వినాయక ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్థాయిలో ఇక్కడ కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏకైక గణేష్ భవన్ మనవద్దే నిర్మిస్తున్నామన్నారు. ఉత్సవ సమితి అడగకపోయినా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈనెల 31న నాటికి గణేష్ భవన్ పైకప్పు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాల కోసం రిజిస్ట్రేషన్‌లకు ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్, సీతారామారావు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, నాయకులు కృష్ణమోహన్, చెరుకుపల్లి రాజేశ్వర్, గణేష్ ఉత్సవ కమిటి ముఖ్యులు ఎ. నరెందర్, చాపల హనుమంతు, లక్ష్మినారాయణ, విఘ్నేష్, శ్రీకాంత్, సుబ్రమణ్యం, సత్యనారాయణ, బుచ్చారెడ్డి, నిరంజన్, సంపత్‌కుమార్, పాండురంగం తదితరులు పాల్గొన్నారు. 0

మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాల్గొన్న గణేష్ ఉత్సవ కమిటి నాయకులు

స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో ప్రజలందరు భాగస్వాములు కావాలి

నారాయణపేట,ఆగస్టు09 ప్రభాతవార్త:స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో ప్రజలందరు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హర్‌ఘర్ తిరంగా అనే కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే ఎన్. రాజేందర్‌రెడ్డితో కలిసి స్థానిక 8వ సత్య సాయి కాలనీలోని జాతీయ జెండాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి చాటుకోవడమే కాకుండా ప్రతి వ్యక్తిలో జాతీయ భావం పెంపొందించే విధంగా జిల్లాలోని ప్రతి ఇంటికి ఒక జాతీయ జెండాను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజులపాటు జెండా ఎగురవేయడంలో ప్రభుత్వం కొంత వెసలుబాటును కల్పించిందన్నారు. నిబంధనల ప్రకారం అయితే ఉదయం ఎగురవేసిన జాతీయ జెండాను సూర్యాస్తమయంలోపు తీసేయాల్సి ఉంటుందన్నారు. కానీ ఈ వేడుకలకు వెసలుబాటు కల్పిస్తూ ఇళ్లపై 13వ తేదీన ఎగురవేసిన జాతీయ పతాకాన్ని 15 వరకు ఉంచి ఆ రోజు సాయంత్రం తీయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా జాతీయ పతాకం ఎక్కడ అవమానపడే విధంగా చేయకుండా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పతాకాన్ని తలకిందులుగా ఎగురవేయకుండా జాగ్రత్తలు తీసుకుని సరిగ్గా ఎగురవేయకుండా జాగ్రత్తలు తీసుకుని స

ఎమ్మెల్యే ఆలకు థియోటర్ యజమానుల ఘనసన్మానం

దేవరకద్ర రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త: దేవరకద్రలో మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి స్థానిక రాఘవేంద్ర థియోటర్ యమానులు ఘనంగా సన్మానించారు. దేవరకద్రలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు-2022ల సందర్భంగా స్థానిక రాఘవేంద్ర థియోటర్‌లో విద్యార్థులకు గాంధీ సినిమాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలకు థియోటర్ యజమానులు కల్వకన్నయ్యశెట్టి సోదరులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణశ్రీకాంత్,యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,వైస్ యంపిపి తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,సిఐ రజితారెడ్డి,ఎస్ఐ భగవంతరెడ్డి,తహశీల్దార్ జ్యోతి,యంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ కొండ విజయలక్ష్మీ,మార్కెట్ చైర్మెన్ కొండ సుగుణ,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివరాజ్,ఈఓ సిత్యానాయక్,నాయకులు నరేందర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి,కొండ శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు,ఆయా గ్రామాల పాఠశాలల విధ్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వీఆర్ఏలపై దయ చూపాలని పీర్లకు వినతిపత్రం..

అమరచింత,ఆగష్టు 09 ప్రభాతవార్త: ప్రభుత్వం వీఆర్ఏలపై దయ చూపాలని డిమాండ్ చేస్తు వీఆర్ఏ గత 16రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ చేస్తూ పెద్ద పీర్ల మసీదు దగ్గర అల్వ చుట్టూ ప్రదర్శనలు చేసి రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ లపై దయ చూపాలని వీఆర్ఏలు పీర్లకు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వీఆర్ఏల జేఏసీ మండల అధ్యక్షుడు మహిమూద్, మునిస్వామి, రవికుమార్, నారాయణ మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని గత 16రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందిచకపోవడం బాధాకారమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు అసెంబ్లీలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు . అర్జున్, గాయిత్రి,శ్రీను,వెంకటన్న,శాంతన్న,విష్ణు,గోవర్ధన్, ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు .

జాతీయ పతాకాన్ని ఎగురవేద్దాం..దేశ భక్తిని చాటుదాం..

జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్

వనపర్తి టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త: దేశ పౌరులుందరు తమతమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ ఎలుపునిచ్చారు . భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చిన హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం 16వ వార్డు పాతకోట లో ఇంటింటికి జాతీయ పతాకాలను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి75 ఏళ్లు పూర్తి అవుతున్న చారిత్రాత్మక తరుణంలో ప్రతి ఒక్కరు ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి అన్నారు .ఈ అజాదికా అమృత మహోత్సవం కార్యక్రమం ను పౌరులందరు పండుగలా జరుపుకోవాలి అన్నారు. వాదం పెంపొందించే తిరంగ కార్యక్రమం వలన మన దేశ ఐక్యత ప్రపంచానికి చాటి చెప్పే కార్యక్రమంలో మనందరం భాగస్వామ్యం అవ్వాలన్నారు.ఈగొప్ప కార్యక్రమంచేసి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులకు అంకితం ఇవ్వాలన్నారు . బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుడు హరిసూరి, లోకేష్, తరుణ్ నాయకులు చక్రవర్తి, యువకులు మధు, అనిల్, యూసఫ్, శివ, సుదర్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు .

ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగురవేయాలి:ఎంపిపి వై. రాజారెడ్డి

మద్దకల్,ఆగస్టు 09 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశానుసారం బిజ్వారం గ్రామంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మన్న ఆధ్వర్యంలో జాతీయ జెండా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దకల్ మండల ఎంపిపి వై.రాజారెడ్డి హాజరై గ్రామ ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి రాజారెడ్డి మాట్లాడుతూ దేశంలోని కులమతాలకతీతంగా పేద, ధనిక తేడా లేకుండా దేశ ప్రజలు ఒకేరోజు జరుపుకునే గొప్ప పండుగ జాతీయ జెండా పండుగ అని అన్నారు. బ్రిటిష్ ఆంగ్లేయుల పరిపాలన నుండి వారి అక్రమ పాలనకు చరమగీతం పాడి స్వదేశం సిద్ధించిన ఆగస్టు 15వ తేదీన జాతీయ జెండా పండుగ జరుపుకోవడం భారతదేశ ప్రజలకు గర్వించదగ్గ రోజని అన్నారు. నాడు ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైన జాతీయజెండా ఆవిష్కరణ నేడు ప్రతి ఇంటిపై భారతదేశ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం కులమతాలకతీతంగా ఒకే రోజు అమరుల త్యాగాన్ని తలచుకుంటూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకోవడం దేశ ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. నేటి యువత చెడుమార్గాల్లోకి వెళ్లకుండా దేశ అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్న, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటన్న, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేష్, టిఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, సవారన్న, గోపాల్, యువజన నాయకులు గోవింద్, మల్లయ్య, పంచాయతీ సిబ్బంది కందికొట్టె గోకరన్న, సత్యన్న, భీమన్న, ఈతచెట్టు సవరన్న తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలో జాతీయ జెండాలు పంపిణీ

కృష్ణ,ఆగస్టు 09 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కృష్ణ మండల కేంద్రంతో పాటు ఖాన్‌దొడ్డి, కున్సి, హిందూపూర్ తదితర గ్రామాలలో ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలను మంగళవారం పంపిణీ చేశారు. భారతదేశ ప్రధానమంత్రి నరెంద్రమోడీ పిలుపు మేరకు 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులను స్మరించుకుంటూ ప్రతి ఇంటికి జాతీయ ముువ్వన్నెల పతాకాన్ని పంపిణీ చేసి ప్రతి ఒక్కరు ఇంటిపై నుంచి జాతీయజెండాను ఎగురవేసి దేశంపట్ల భక్తి భావంతో జాతి సమగ్రత స్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిప్పయ్య, ఉపసర్పంచ్ అశోక్, శ్రీనివాసులు,మహదేవ్,ఎంపిడిఓ శ్రీనివాసులు, అమర్ దీక్షిత్, మాజీ సర్పంచ్ మహదేవ్, కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్, వెంకట్‌రెడ్డి, సర్పంచ్ శంకరమ్మ, ఆంజనేయులు, ఎంపిటిసి రాంచందర్, ఉపసర్పంచ్ మణెమ్మ, బాలరాజ్, మాజీ ఉపసర్పంచ్ నల్లె నర్సప్ప, సిద్దప్ప పాల్గొన్నారు.

న్యాయం చేయమని కోరితే అరెస్టులా ఇదెక్కడి పరిపాలన..?

- అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలి

- జిల్లా అధ్యక్షులు రాజేష్ రాథోడ్

అచ్చంపేట అర్బన్,ఆగస్టు 09 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సమస్యలను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టని తరుణంలో పోడు భూములకై గిరిజన గోడు వినిపించేందుకు రాష్ట్రంలో ఉన్న గిరిజన ఆదివాసీ రైతులు, నాయకులు, మేధావులతో కలిసి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం రోజున పోడు గిరిజన గోడు అనే నినాదంతో ఛలో ప్రగతి భవన్ ముట్టడిలో భాగంగా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని సేవాలాల్ సేన నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు రాజేష్ రాథోడ్ అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయి వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సమయంలో కూడా అనాదిగా అడవినే నమ్ముకుని ఉన్న గిరిజన తండాలు, గూడాలు నేటికి కనీసం రవాణా సౌకర్యం లేకుండా ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఇంకోవైపు పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు నేటికి భూమి మీద ఎటువంటి హక్కులు కల్పించలేదు. ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, అందులో భాగంగా నేడు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టిన సేవాలాల్ సేన నాయకులను, కార్యకర్తలను గిరిజన నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అరెస్టు చేసిన సేవాలాల్ సేన నాయకులను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికే గాంధీ సినిమా ప్రదర్శన..

-ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి -విధ్యార్థులతో కలసి గాంధీ చిత్రాన్ని తిలకించిన ఎమ్మెల్యే ఆల



దేవరకద్రలో జాతీయజెండాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆల

అధికారులతో కలసి గాంధీ సినిమాను చూస్తున్న ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త: విధ్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికే గాంధీ సినిమాను వారికోసం ప్రదర్శిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్రలో మంగళవారం స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు-2022ల సందర్భంగా స్థానిక రాఘవేంద్ర థియోటర్‌లో విధ్యార్థులకు గాంధీ సినిమాను ప్రదర్శించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సినిమా ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 552 థియోటర్‌లలో విద్యార్థులకు ఉచితంగా గాంధీ సినిమాను ప్రదర్శించడం జరిగిందన్నారు. దీనికి గాను 22 లక్షల మంది విధ్యార్థులు ఈ సినిమాను తిలకించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మాగాంధీ పోరాడిన విధానం విధ్యార్థులకు తెలియజేయడానికి ఈ సినిమాను ప్రదర్శించడం జరగుతుందన్నారు. ఈ సందర్భంగా విధ్యార్థులతో కలసి ఎమ్మెల్యే ఆల గాందీ సినిమాను తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణశ్రీకాంత్,యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,వైస్ యంపిపి తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,సిఐ రజితారెడ్డి,ఎస్ఐ భగవంతరెడ్డి,తహశీల్దార్ జ్యోతి,యంపీడీఓ శ్రీనివాసులు,సర్పంచ్ కొండ విజయలక్ష్మీ,మార్కెట్ చైర్మెన్ కొండ సుగుణ,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివరాజ్,ఈఓ సిత్యానాయక్,నాయకులు నరేందర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి,కొండ శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు,ఆయా గ్రామాల పాఠశాలల విధ్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆల

దేవరక ద్ర యంపీడీఓ కార్యాలయం వద్ద మంగళవారం స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులకు జాతీయ జెండాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు-2022లను దాదాపు 15రోజుల పాటు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయాలన్నారు. ఈ సంద ర్భంగా జెండా ఎగురవేసే నిబందనలను ఖచ్చితంగా పాటించాలని ఎమ్మెల్యే ఆల సూచించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణశ్రీ కాంత్,యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,వైస్ యంపిపి తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసిం హ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,సిఐ రజితారెడ్డి, ఎస్ఐ భగవంతరెడ్డి,తహశీల్దార్ జ్యోతి,యంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ కొండ విజయలక్ష్మీ,మార్కెట్ చైర్మెన్ కొండ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో ప్రారంభమైన అఖండ విష్ణు సహస్రపారాయణం

-24 గంటలు పారాయణ పఠనం -ప్రారంభమైన వీరభద్రస్వామి అఖండదీపారాధన -కొనసాగుతున్న శాంతిహోమం

మన్యంకొండలో పారాయణాన్ని పఠిస్తున్న భక్తులు

దేవరకద్ర రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో సోమవారం రాత్రి అఖండ విష్ణు సహస్రపారాయణ పఠన పూజా కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి ఏడాది దేవస్థానంలో అఖండ విష్ణు సహస్రపారాయణ పఠన పూజా కార్యక్రమాన్ని 24 గంటలపాటు పఠించడం ఆనవాయితీ వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఆ కార్యక్రమాన్ని ప్రత్యేక పూజల అనంతరం సా ప్రదాయరీతిలో ప్రారంభించారు. దేవాలయం లోని శ్రీ హనుమద్దాసుల మంటపంలో ప్రారంభించిన ఈ కార్యక్రమం లో అర్చకులు,వేధపండితులు,పాలమూరు అఖండ విష్ణు సహస్రపారా యణ బృందం సభ్యులు,వికాస తరంగిణి సభ్యులు పారాయణాన్ని పఠించనున్నారు.ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధు సూధన్‌కుమార్,అళహరి రాయకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి అఖండదీపారాధన ప్రారంభం

మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి అనుబంద దేవాలయమైన శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం అఖండదీపారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఏడాది శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి క్షేత్రపాలకుడైన శ్రీ వీరభద్రస్వామి వారి అఖండదీపారాధన పూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో బాగంగానే ఈ ఏగాది కూడ స్వామి వారా అఖండదీపారాధన పూజ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ప్రారంభించారు. దాదాపు 41 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని దేవస్థానంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రాయకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శాంతిహోమం...

శ్రావణమాసాన్ని పురస్కరించుకొని దేవస్థానంలో ప్రారంభమైన శాంతిహోమం కార్యక్రమాన్ని పురోహితులు సాంప్రదాయరీతిలో నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 1 వరకు దాదాపు నెల రోజుల పాటు దేవస్థానంలో ఈ పూజలు నిర్వహించనున్నారు. అలాగే బుధ,గురు,శుక్రవారాలలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశేషమాసాన్ని పురస్కరించుకొని మన్యంకొండకు స్వామి దర్శనానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలివస్తున్నారు.

పార్లమెంట్ సమావేశాలు రద్దు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసి రాస్తారోకో నిర్వహించిన ఎమ్మార్పీఎస్

నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మక్తల్,ఆగస్టు 09 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి పార్టీ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో భాగంగా విన్నవించడానికి వెళ్లినప్పుడు చేసిన దాడికి నిరసనగా అదేవిధంగా వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించి తక్షణమే చట్టబద్ధత కల్పించాలని చెప్పి డిమాండ్ చేస్తూ వ్యూహాత్మకంగా, ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు సమావేశాలు రద్దు చేయడం జరిగింది. దీనికి నిరసనగా ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ కుల ఉపకులాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ విలేఖరుల సమావేశం నిర్వహించారు. అనంతరం డిప్యూటి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కుట్ర పూరితంగా ఎస్సీ ఉపకులాల ప్రజా డిమాండ్‌ని పరిష్కరించాల్సింది పోయి జవాబుదారి తనంతో నిర్ణయం తీసుకోవాల్సింది పోయి తప్పించుకుని పార్లమెంట్ సమావేశాలు రద్దు చేయడం శోచనీయమని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదిస్తే అన్ని రంగాల్లో ఎస్సీ కులాలకు సామాజిక న్యాయం దక్కేదని బిజెపి ప్రభుత్వం ఈ సమస్యని కావాలని జటిలం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు జీర్గల్ నాగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జె. నరసింహులు, సలహాదారులు అడ్వకేట్ దత్తాత్రేయ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల వేదిక నాయకులు జి.నారాయణ, జ్ఞాన ప్రకాష్, రవిప్రసాద్, భీమేష్, కుల నిర్మూలన పోరాట సమితి బాధ్యులు రాములు, విజయ్‌కుమార్, ఎస్సీ ఉపకులాల రాష్ట్ర నాయకులు గడ్డం కృష్ణయ్య, బేడ, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సల్ల వెంకటయ్య, బేడ, బుడగ జంగం మండల నాయకులు జి. శంకర్, బిజెహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు సిరిగిరి శ్యాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకులు టీఆర్ఎస్ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి..

మండల టీఆర్ఎస్ దళిత నాయకుల డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న మండల తెరాస నాయకులు

శ్రీరంగాపురం,ఆగష్టు 09 ప్రభాతవార్త: వనపర్తి బీఎస్పీ బహిరంగ సభలో టీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఎస్పీ నాయకులు వెంటనే ఉపసంహరించు కోవాలని టీఆర్ఎస్ దళిత నాయకులు డిమండ్ చేశారు . మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి నివాసంలో మంగళవారం టీఆర్ఎస్ దళితులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈనెల 7వ తేదీన వనపర్తిలో బీఎస్పీ పార్టీ నిర్వహించిన బహుజన రాజ్యాధికార సంకల్ప సభలో ఎంపీటీసీ మాట్లాడుతూ టీఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పై ప్రెస్‌మీట్ లో తీవ్రంగా ఖండించారు . ఈ సమావేశంలో టీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, సర్పంచ్ వినీల రాణి, టీఆర్ఎస్ నాయకులు లెక్చరర్ కురుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అన్ని విధాల అండగా నిలబడి వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి తమ శాయశక్తుల 24 గంటల కరెంట్ పేదలకు ఏ ఆపద వచ్చిన ముందుంటున్నారు . గ్రామాల్లో వ్యవసాయానికి పంట కాలువల ద్వారా నీళ్లు అందిస్తూ నిరంతరంగా 24 గంటల కరెంట్, రైతులకు రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్దులకు, వితంతువులకు 2016, 3016 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అందుకు ప్రజలు మంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని మంత్రికి నీళ్ల నిరంజన్ రెడ్డి అనే బిరుదు ఇవ్వడం ఎంతో గర్వకారణం అలాంటి మంత్రి నీళ్ల నిరంజన్ రెడ్డి పై నీ స్థాయిని మరిచి మాట్లాడడం నీకు సరికాదని మాట్లాడే ముందు నోరును అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, అదేవిధంగా బీఎస్పీ పార్టీకి బహిరంగ సభకు రాకుండా అడ్డుకుంటున్నారని అడ్డగోలు మాటలు చెప్పడం సరికాదని అలా ఎవరైనా ఆపినట్లు నీ దృష్టిలో ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ ని కురుమూర్తి హెచ్చరించారు . సర్పంచ్ వినీలా రాణి మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ నాయకులు టీఆర్ఎస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో మంచి ఆదరణ కలిగిన వ్యక్తిగా మన నీళ్ల నిరంజన్ రెడ్డి ఉన్నారని, నీవు నీ స్థాయిని మరచి మాట్లాడడం సరికాదని ఆమె హెచ్చరించారు . టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో దళితులకు 100 మందికి దళిత బంధు పథకం వస్తే దీనిలో టీఆర్ఎస్ కార్యకర్తలకు ఎక్కడా ఇవ్వలేదు . ఈ పథకం పారదర్శకంగా జరిగింది . ఎవరు ఏ పార్టీలోనైనా ఉండొచ్చు వారు పని చేసే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేసుకోవచ్చు కానీ ఇతర పార్టీల పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని ఆయన డిమాండ్ చేశారు . కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కేశపాగ శ్రీనివాస్, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ వెంకటస్వామి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్వతాలు, డాక్టర్ కరుమన్న, దేవదసు, రాజు, టీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

ఇంటింటికి జాతీయ పతాకం పంపిణీ

మక్తల్,ఆగస్టు09 ప్రభాతవార్త: మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 13, 14వ వార్డులలో ఇంటింటికి జాతీయ పతాకం పంపిణీ కార్యక్రమంలో భాగంగా 75వ స్వాతంత్ర వేడుకలకు జాతీయ జెండాలను పురపాలక చైర్‌పర్సన్ పావని మల్లికార్జున్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అచల రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు కౌపల్య నాగప్ప, కొండయ్య, నాయకులు కర్నిస్వామి, బలరాంరెడ్డి, మల్లికార్జున్, రాజశేఖర్‌రెడ్డి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెవైఎం ఆధ్వర్యంలో 12న తిరంగా యాత్ర

మక్తల్,ఆగస్టు 09 ప్రభాతవార్త : జాతీయ బిజెపి పార్టీ సూచన మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మక్తల్ అసెంబ్లీ కేంద్రంలో బైక్ ర్యాలీ (తిరంగా యాత్ర) నిర్వహిస్తున్నట్లు బిజెవైఎం జిల్లా నాయకులు మంజునాథ్, మహేష్‌సాగర్, పట్టణ అధ్యక్షుడు కావలి నర్సింహ తెలిపారు. దేశ సమైక్యతను చాటే విధంగా భారత ప్రియతమ ప్రధాని నరెంద్రమోదీ ఆదేశానుసారం హర్ ఘర్ తిరంగా యాత్రను కూడా ప్రతిఒక్క భారతీయుడు నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. మక్తల్ పట్టణంలో ఈనెల 12న నిర్వహించే బైక్ ర్యాలీని బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామకృష్ణ, రాజేష్‌సాగర్, ఆనంపల్లి, రమేష్, రాజగౌడ్, బ్యాటరీ రాజులు పాల్గొన్నారు.

బిసి హ

ఘనంగా ర్యాలీ, వజ్రోత్సవ వేడుకలు

ఉట్కూర్,ఆగస్టు 09 ప్రభాతవార్త : ఉట్కూర్ మండలంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఇంటిపై ఎగరేసి ర్యాలీ ప్రారంభించారు. భారతమాతాకి జై అంటూ గ్రామ పంచాయతీ నుండి వివిధ వార్డుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ నాయకుల జెండాలను పటుకుని ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. స్వాతంత్ర పోరాటంలో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఉట్కూర్ మండల సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ 200ల సంవత్సరాల బ్రిటిష్ పాలన కోసం సాగిన పోరాట ఘటం ప్రపంచ చరిత్రలోనే చిరస్థాయిగిలించదగినదని, ఆనాడు ఆ వీరుల త్యాగాల ఫలితమే నేటి మన స్వాతంత్ర్య జీవనం అని ఈనాడు దేశ వ్యాప్తంగా జరుగుతున్న వజ్రోత్సవ వేడుకల్లో మనం భాగస్వాములుగా ఉంటున్నందుకు ధన్యలమన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, మండల ఎంపిటిసి హనుమంతు, ప్రభుత్వఅధికారులు,వార్డుమెంబర్లు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు గాంధీ సినిమా ప్రదర్శన...

కల్వకుర్తి, ఆగస్టు 09, ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని అశోక థియేటర్‌లో మార్నింగ్ షో గాంధీ సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్య అతిథిగా హాజరై అశోక థియేటర్ వద్ద విద్యార్థులతో కలిసి జాతీయ జెండా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రకరకాల సామాజిక కార్యక్రమాలతో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ ఉత్సవాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు వజ్రోత్సవాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఎసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ సైదులుగౌడ్, గోరెటి శ్రీను, నాయకులు నూనె శ్రీను, కిశోర్‌రెడ్డి, భగత్‌సింగ్, అశోకచారి, వెంకటయ్య, ఎంఈఓ భానునాయక్, ఆర్డీఓ సీనియర్ అసిస్టెంట్ నజీర్, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

మొహర్రం పండుగ స్ఫూర్తి... త్యాగానికి ప్రతీక..

కల్వకుర్తి, ఆగస్టు 09, ప్రభాతవార్త:మొహర్రం పండుగ స్ఫూర్తి, త్యాగానికి ప్రతీకని మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు పేర్కొన్నారు. మొహమ్మద్ ప్రవక్త మనువడు హజ్రత్ ఇమామ్ హుసేన్ బలిదానానికి ప్రతీకగా ఈ మొహర్రం పండుగను నిర్వహించుకుంటారని గుర్తు చేశారు. ధర్మ పరిరక్షణ, మానవసేవ, త్యాగం వంటి మహత్తర సందేశాన్ని మొహర్రం గుర్తు చేస్తుందన్నారు. మొహర్రం స్ఫూర్తిగా మనమంతా మానవతావాదానికి పునరంకితమవుదామని వారు పేర్కొన్నారు. మొహర్రం పండుగను పురస్కరించుకొని మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పీర్ల చావిడి వద్దకు మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు హాజరై ప్రత్యేక ఫాతిహా కార్యక్రమాలు నిర్వహించారు. పీర్ల చావిడి నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సైదులుగౌడ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శశివకుమార్, బీసీ యువజన సంఘం కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు దివాకర్, సత్యం, గోపాల్ తదితరులు ఉన్నారు.

మొహర్రం వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

అడ్డాకుల. ఆగస్టు 09. ప్రభాతవార్త: మండల పరిదిలోని రాచాల గ్రామంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన మొహర్రం వేడుకలలో దేవరకద్ర ఎమ్మల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. దర్గాలో పూజలు నిర్వహించిన అనంతరం పీర్ల వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగార్జున్ రెడ్డి, జిల్లాపరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మమమూద్, మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు చక్రపాణి రెడ్డి, వివిద పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

ఇటిక్యాల,ఆగస్టు 09 ప్రభాతవార్త : 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు, రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో కీలక పాత్ర వహించిన కాంగ్రెస్ పార్టీ అందుకుగాను భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అలంపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాలలో 151 కి.మీ. పాదయాత్ర చేస్తుండగా మంగళవారం జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అలాగే అలంపూర్‌లోని దర్గాను సందర్శించి అక్కడి నుండి మొదటిరోజు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇమాంపురం, లింగనవాయి తదితర గ్రామాలకు పాదయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన లింగనవాయి గ్రామ సర్పంచ్ రంజాన్‌బి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను చూస్తూ పేద ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిపై పోరాటం చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా పోరాటానికి సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఊరూరా ప్రజల సమస్యలు వింటూ పాదయాత్ర ముందుకు సాగుతుంది. 151 కి.మీ. మేర చేపట్టిన స్వతంత్ర గౌరవ పాదయాత్రకు ప్రజలు, మేధావులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పటిష్టతలో యువత భాగస్వాములు కావాలి

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రాథోడ్

లింగాల,ఆగస్టు 09 ప్రభాతవార్త : సమాజానికి మార్గదర్శకులుగా నిలిచే యువత కాంగ్రెస్ పటిష్టతలో భాగస్వాములు కావాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డా. శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. 62వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ధారారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, మతవాద పార్టీలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధి యువజన కాంగ్రెస్ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు యువజన కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలపై పోరాటాలను చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలలో యువత పాత్ర మరువలేనిదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధి కాంగ్రెస్ పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారి ఎదుగుదలకు చేయూతనందిస్తున్నారని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అంకితభావంతో పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్భాగమైన యువజన కాంగ్రెస్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ ప్రజల అభిమానాన్ని పొందుతూ కాంగ్రెస్ పట్ల నమ్మకాన్ని కలుగజేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అచ్చంపేటలో మొదలుపెట్టిన పాదయాత్ర లింగాల మీదుగా సాగే వారం రోజులు 75కి.మీ. పాదయాత్రలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రవి, దస్తగిరి, జనార్ధన్, రాంబాబు, బుడ్డయ్య పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ఆరంభమైన స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు..!!

- ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ..
- 16న సామూహిక జాతీయగీతాలాపనలు..
- భూత్పూర్ మున్సిపాలిటీ కమిషనర్ నూరుల్ నజీబ్

జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

భూత్పూర్,ఆగస్టు 9, ప్రభాతవార్త : భారత 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాలలో మంగళవారం నుంచి ఘనంగా ఆరంభమయ్యాయి. వేడకల్లో భాగంగా 9న ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ,10న వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, 11న ఫ్రీడం రన్ నిర్వహణ,12న రాఖీ దినోత్సవ సందర్భంగా వివిధ మీడియాల సంస్థల ద్వారా ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాలు,13న విద్యార్థులు, యువకులు, మహిళలు వివిధ సామాజిక వర్గాలతో వజ్రోత్సవ ర్యాలీలు ఉంటాయని కమిషనర్ నూరుల్ నజీబ్ తెలిపారు.ఇదేవిధంగా ఆగస్టు14న సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆగస్టు15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆయా కార్యాలయాలు, సంస్థలు విరివిగా పతాకావిష్కరణలు, ఉపన్యాసాల నిర్వహణ, 16న ఏకకాలంలో ఎక్కడివారు అక్కడ పట్టణ,రూరల్ ప్రాంత వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపనలు,17న రక్తదాన శిబిరాల నిర్వహణ,18న ఫ్రీడమ్ కప్ పేరిట క్రీడల నిర్వహణ,19న ఆసుపత్రులు,వృద్ధాశ్రమాలు, అనాథశరణాలయాలు,జైళ్లలో ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం, 20న దేశభక్తి,జాతీయస్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ముగ్గుల పోటీలు,21న వజ్రోత్సవాల సందర్భంగా మున్సిపల్ పాలకమండలి ప్రత్యేక సమావేశాలు,22న కార్యాలయాల సమావేశాలు, ఆయా కార్యాలయాల వద్ద వజ్రోత్సవ వేడుకల ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ నూరుల్ నజీబ్ తెలిపారు.

పట్టణ పట్టణ ప్రజలు ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్ గౌడ్,తహసిల్దార్ చెన్నకిష్టన్నతో పాటు నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, సత్తూరు అశోక్‌గౌడ్,సత్తూరు రాకేష్, సత్తూరు సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాటి స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించడమే ఆజాదీ కా గౌరవ్ పాదయాత్ర..

దేశం కోసం కుటుంబాన్ని కల్పోయిన గాంధీ కుటుంబం.. ఆల్ ఇండియా కాంగ్రెస్ ఓబీసీ కోఆర్డినేటర్ డాక్టర్ కేతూరి

మహ్మదాపూర్ గ్రామంలో పాదయాత్రను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్.కేతూరి వెంకటేష్

పాన్‌గల్,ఆగష్టు 09 ప్రభాతవార్త: నాటి స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించడమే తమ ఆజాదీ కా గౌరవ్ పాదయాత్ర ఉద్దేశమని ఆల్ ఇండియా కాంగ్రెస్ ఓబీసీ కోఆర్డినేటర్ డాక్టర్ కేతూరి వెంకటేష్ అన్నారు . కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆజాదీ కా గౌరవ్ పాదయాత్ర కార్యక్రమాన్ని మంగళవారం పాన్‌గల్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో ఆయన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు . జాతిపిత మహాత్మగాంధీ, భారతరాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు . ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కేతూరి వెంకటేష్ మాట్లాడారు దేశం కోసం దేశ ప్రజల సంక్షేమం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందని 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా నాటి స్వాతంత్ర సంగ్రామ చరిత్రను నేటి తరానికి చాటి చెప్పాలని ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆజాది కా గౌరవ్ పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు . ప్రతి నియోజకవర్గంలో రోజుకు 15 కిలో మీటర్ల మేర 5 రోజులపాటు పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు . 1885 మొదలుకొని 1947 వరకు జరిగిన అనేక ఉద్యమాల్లో బ్రిటిష్ సైనికుల లాఠీ దెబ్బలు, తుపాకీ తూటలకు ఎదురొడ్డి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఈ దేశంలో నుంచి కాంగ్రెస్ పారద్రోలిందని వివరించారు . దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ నవభరత నిర్మాణం చేసి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను, బహుళార్థ సాధక ప్రాజెక్టులను నిర్మాణం చేసిందన్నారు . అనేక సంస్కరణలు తీసుకొచ్చి పేదరికం నిర్మూలనతో పాటు దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ కీలక భూమిక పోషించదని ఆయన గుర్తు చేశారు . పాదయాత్ర చేసే ప్రాంతంలో స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానాలు చేస్తామని, అమరులైన సమరయోధుల స్థూపాల వద్ద నివాళులు అర్పిస్తామని తెలిపారు . కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యనిర్వాహక సెక్రటరీ రంగినేని జగదీశ్వర్ రావు, టీపీసీసీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కటమోని తిరుపతమ్మ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి, జిల్లా కార్యదర్శి బుసిరెడ్డిపలిల కృష్ణ, ఎ.బ్లాక్ అధ్యక్షుడు రాము యాదవ్, కటమోని కృష్ణయ్య గౌడ్, పాన్‌గల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ నాయుడు, నాయకులు సుధాకర్ యాదవ్, చంద్రయ్య, యువ నాయకులు రోహిత్ సాగర్, మహ్మదాపూర్ ఉపసర్పంచ్ బాలరాజు, మల్లాయిపల్లి మాజీ ఎంపీటీసీ బుచ్చి రెడ్డి, కదిరెపాడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్

చెక్కు అందజేస్తున్న ఎంపీ పోతుగంటి రాములు, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్

కల్వకుర్తి, ఆగస్టు 09, ప్రభాతవార్త:పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లోని మండలాల్లోని పర్వీన్ బేగంకు రూ.20వేలు, లక్ష్మికి రూ.60వేలు, శివకుమార్‌కు రూ.60వేలు, కొండారెడ్డికి రూ.47వేలు, కృష్ణమ్మకు రూ.28వేలు, అలివేలుకు రూ.55 వేలు, పార్వతమ్మకు రూ.11,500లు, రహీమాబేగంకు రూ.23వేలు, ధనమ్మకు రూ.36వేలు, దుబ్బాక శ్రీనుకు రూ.28వేలు, టి.వెంకటమ్మకు రూ.60వేలు, సాజీదాబేగంకు రూ.1,50లక్షలు, మానసరెడ్డికి రూ.40వేలు, చిన్నికి రూ.35వేలు, పుల్లయ్యకు రూ.60వేలు, ముంతోజు శ్రీనివాసాచారికి రూ.1లక్ష, లవన్‌కుమార్‌కు రూ.47.500, గోపాల్‌కు రూ.1లక్ష, షేక్ మాలిక్‌కు రూ.1,50లక్షలు, మల్లేష్‌కు రూ.47,500ల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హైదరాబాద్‌లోని ఎంపీ కార్యాలయంలో కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్‌తో కలిసి ఎంపీ రాములు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో పలు మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నం..

తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు ఎంఎ ఖాదర్ పాషా

వనపర్తి టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా మారాయని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లను పట్టించుకోని అధికారులు, రోడ్ల విస్తరణ అని మూడు సంవత్సరాలు దాటిన ఇంతవరకు పూర్తి కాలేదని తెలిపారు . రోడ్ల విస్తరణలో చాలా మంది ప్రాణాలు బలి అవుతున్నాయి అని అన్నారు . రోడ్ల విస్తరణ పేరుతో రోడ్లను పట్టించుకోని మున్సిపల్, ఆర్ఎంబి అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు . కానీ ఈ రోడ్డు మీదనే ఎన్నో సార్లు వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పోతుంటారు కానీ చూసి చూడనట్లు వెళ్తారని అన్నారు . మిషన్ భగీరథ కాలువల త్వకాలు కూడా చాలా దుర్మార్గంగా ఉన్నాయని అన్నారు . ఆ గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చలేని మిషన్ భగీరథ కాంట్రాక్టర్స్ పట్టించుకోని, అధికారులు అని మండి పడ్డారు . స్కూల్ కి వెళ్తున్న చిన్న పిల్లల ఆటో డాక్టర్ చల్మారెడ్డి ఆసుపత్రి దగ్గర గత నాలుగైదు రోజుల కింద ఆటో బోల్తా పడడం జరిగిందన్నారు . కానీ పిల్లలకు మాత్రం ఎలాంటి దెబ్బలు తగలలేదు పిల్లలు అందరు సురక్షితంగా బయటపడ్డారు నేను కళ్లార చూశానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . కానీ ఇటువంటి రోడ్డుపై పోయే వారు చాలా మంది ప్రజలు బాటసారులు చాలా ఇబ్బంది పడుతున్నారు రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా కోరారు .

స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిద్దాం:డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పాదయాత్ర చేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 09 ప్రభాతవార్త : స్వాతంత్ర స్ఫూర్తిని కొనసాగిద్దామని డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని టిపిసిసి పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆజాది గౌరవ్ పేరిట పాదయాత్ర నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర ఆర్టీసి బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, అశోక్ టాకీస్ చౌరస్తా, క్లాక్‌టవర్ వరకు నిర్వహించి అక్కడ గాంధీజి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం అక్కడినుండి పాత బస్టాండ్, తెలంగాణ చౌరస్తా, ఎర్రసత్యం చౌరస్తా, రైల్వే స్టేషన్, శెట్టి కాంప్లెక్స్ మీదుగా న్యూటౌన్ వరకు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలతో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ దేశ పున: నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రస్తుత పాలకులు మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర ఉద్యమాన్ని చేపడదామని పిలుపునిచ్చారు. ఈనెల 11,12 తేదీల్లో దేవరకద్ర నియోజకవర్గ, 13,14 తేదీల్లో జడ్చర్ల నియోజకవర్గం, 15న మహబూబ్‌నగర్ మండలంలో పాదయాత్ర చేపడతామని అన్నారు. పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్‌గౌడ్, సంజీవ్ ముదిరాజ్, టిపిసిసి కార్యదర్శులు వినోద్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, కొండ ప్రశాంత్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

పార్కు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్..!!

భూత్పూర్,ఆగస్టు9, ప్రభాతవార్త : భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిద వార్డు రాజీవ్ స్వగృహాలో ఏర్పాటు చేయనున్న పార్కు పనులను మంగళవారం భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్ గౌడ్‌తో పాటు కమిషనర్ నూరుల నజీబ్, మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, ఫారూఖ్ నాయకులు సత్తూరు అశోక్‌గౌడ్, గడ్డం రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాదయాత్రలో దేవరకద్ర నాయకులు

దేవరకద్ర రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లో మంగళవారం కాంగ్రెస్ నిర్వహించిన పాదయాత్రలో దేవరకద్ర నాయకులు పాల్గొన్నారు. టీపీసీసీ పిలుపు మేరకు క్విట్ ఇండియా వజ్రోత్సవాలలో భాగంగా ఈ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూధన్‌రెడ్డి(జియంఆర్),ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాధాకృష్ణ

వనపర్తిటౌన్,ఆగష్టు09 ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న కేవీపీఎస్ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాధాకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులుగా భగత్, వెంకట్ రాములు ఎన్నికయ్యారు . వారు ఈ సందర్భంగా మాట్లాడుతు 1998లో ఏర్పాటు చేసిన కేవీపీఎస్ సంఘం ఆత్మగౌరవం సమానత్వం కులనిర్మూలన లక్ష్యాలతో కులాని కులవివక్ష ను అంటరానితనాన్ని కూకటి వేళ్లతో పెకిలించి కులరహిత సమాజం కోసం నిరంతరం దళితుల అణగారిన వర్గాలను చైతన్యం చేస్తూ అనేక సామాజిక ఆర్థిక సమానత్వ ఉద్యమాలను నడిపిస్తోంది అని అన్నారు . రాబోయే కాలంలో కులనిర్మూలన కై రాజ్యాంగ, ప్రభుత్వ రంగ సంస్థలు రిజర్వేషన్స్ పరిరక్షణకై కుల, మత, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రభుత్వాల హామీల అమలుకై వనపర్తి జిల్లా దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం సంఘటిత ఉద్యమాలు నిర్వహిస్తూ అన్ని కుటుంబాలకు దళిత బంధు ఎమ్మెల్యే జోక్యం లేకుండా అమలు అయ్యే వరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు .

భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలు

చిన్నచింతకుంట,ఆగస్టు 09 ప్రభాతవార్త : మండలంలోని ఆయా గ్రామాల్లో మొహరం వేడుకలను మండల ప్రజలు భక

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆల ఆర్థికసహాయం

దేవరకద్ర రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కౌకుంట్లలో మంగళవారం మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆర్థికసహాయం అందజేశారు. గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త అబ్దుల్ సలాం ఈనెల 8న గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసు కొన్న ఎమ్మెల్యే ఆల కౌకుంట్ల గ్రామానికి వెళ్ళి మృతిడి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఆ కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్న పూర్ణశ్రీకాంత్,యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,వైస్ యంపిపి తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,మార్కెట్ చైర్మెన్ కొండ సుగుణ,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివరాజ్,నాయకులు నరేందర్‌రెడ్డి,శ్రీకాంత్,శేఖర్‌రెడ్డి,కిష్టన్న,కృష్ణగోపాల్,భాస్కర్‌రెడ్డి,కొండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాక పంపిణీని ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్

అయిజ,ఆగస్టు 09 ప్రభాతవార్త : పురపాలక సంఘం పరిధిలో 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ పతాక పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ జి. చిన్నదేవన్న ప్రారంభించారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ భారతదేశానికి బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం వచ్చి ఈ సంవత్సరంతో 75 సంవత్సరాలు పూర్తి అయిందని ఈ సందర్భంగా స్వాతంత్ర్య వేడుకలు 15 రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారని ఇందులో భాగంగా నేడు ప్రతి ఇంటికి జాతీయ పతాకాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన జాతీయ పతాకాన్ని 13 వ తేదీ నుండి ప్రతి ఇంటిపై ఎగురవేయాలని జెండా ఎగురవేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పట్టణంలోని ప్రతి ఇంటికి జాతీయ జెండాను పంపిణీ చేస్తామని అందరు 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఇంటిపై భాగంలో కాని, ఇంటిముందు వాకిళ్లలో, లేదా కిటికీలకు గాని జెండాను ఎగురవేయాలని సూచించారు. అలాగే జెండాను కాషాయ వర్ణం పైకి ఉండేలా చూసుకోవాలన్నారు. జెండాను కిందికి వెలాడదీయరాదని, జాతీయ జెండాను సమానంగాను, లేదా ఎత్తులో గాని వేరే జెండా ఉండకూడదని, జెండాపై ఎలాంటి రాతలు రాయకూడదని, జెండాతో ఎలాంటివి తయారు చేయకూడదని, జెండాను ఏ వస్తువుకు అడ్డుపెట్టరాదని, జెండాను ఉద్దేశపూర్వకంగా నీటిలో, కాలిబాటలో పడేయరాదని, జెండాను స్కూల్ యూనిఫారంకు అలంకారంగా వాడరాదని, జెండాకు హాని కలిగించే విధంగా ప్రదర్శించరాదని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, టిఆర్ఎస్ నాయకులు వెంకటేష్, మేనేజర్ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ బి. రమేష్, లక్ష్మన్న, పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

భర్త వేధింపులతో గృహిణి మృతి...

లలిత (ఫైల్)

వెల్దండ, ఆగస్టు 09, ప్రభాతవార్త: ప్రేమించి పెళ్లి చేసుకొని అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పిన భర్త ప్రతి రోజు భార్యను వేధింపులకు గురిచేయడంతో క్రిమి సంహారక మందు సేవించి మృతి చెందిన సంఘటన వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఈదమ్మబండ తాండలో చోటు చేసుకుంది. బంధువులు, గ్రామస్తులు కథనం మేరకు వడ్యావత్ లలిత (26), భర్త రాజ్‌కుమార్‌లు ప్రేమించి గత 4 నాలుగు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. కొన్ని రోజుల పాటు వివాహ జీవితం సాఫీగా కొనసాగిన... నిత్యం వేధింపులకు గురి చేయడంతో ఈ నెల 7వ తేదీన క్రిమి సంహారక మందు సేవించడంతో అపస్మారక స్థితిలోకి చేరుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నవీన ఆసుపత్రికి తరలించగా... అక్కడ చికిత్స పొందుతూ సోమవారం లలిత మృతి చెందినది. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. మృతురాలి తండ్రి నేనావత్ గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ నర్సింహ్మాలు పేర్కొన్నారు.

వజ్రోత్సవాల వేడుకల్లో ఫ్రీడంరన్‌ను విజయవంతం చేద్దాం..

వెల్దండ,ఆగస్టు 09, ప్రభాతవార్త: స్వాతంత్రం సాధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 15 రోజుల పాటు ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన మండలంలో ఉదయం 6 గంటలకు ఫ్రీడంరన్‌ను నిర్వహిస్తున్నామని సీఐ రామకృష్ణ తెలిపారు. మంగళవారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ నర్సింహ్మాలుతో కలిసి సీఐ రామకృష్ణ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు, విద్యార్థులతో కలిసి ఉదయం 6 గంటలకు ఫ్రీడం రన్ ప్రారంభమవుతుందని, 16వ తేదీన సామూహిక జాతీయ గీతాలాపన ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వజ్రోత్సవ వేడుకల్లో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీఐ రామకృష్ణ పిలుపునిచ్చారు.

నేడు విద్యార్థులకు మహాత్మాగాంధి సినిమా ప్రదర్శన

చిన్నచింతకుంట,ఆగస్టు 09 ప్రభాతవార్త : స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మహాత్మాగాంధి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన తెలుగు సినిమాను ఉచితంగా చూసేందుకు ఏర్పాట్లు చేసిందని జడ్పీహెచ్‌సి జిహెచ్ఎం రామలింగం మంగళవారం విలేఖరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచింతకుంట ఉన్నత పాఠశాలలో చదువుతున్న మద్దూరు, ఏదులాపూర్, కురుమూర్తి, ఇతర గ్రామాలకు చెందిన విద్యార్థులు 10వతేదీ ఉదయం 8 గం.ల వరకు పాఠశాల వద్దకు చేరుకోవాలని తెలిపారు. చిన్నచింతకుంట పాఠశాల నుండి విద్యార్థులను దేవరకద్రకు తీసుకువెళ్లి గాంధి సినిమాను చూయించుకుని రావడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మీరు తల్లిదండ్రుల అనుమతి తీసుకుని ఉపాధ్యాయులకు తెలపాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చేటప్పుడు టిఫిన్ చేసి వచ్చేటప్పుడు వాటర్ బాటిల్, పెన్ను, నోట్‌బుక్కు తెచ్చుకోవాలని, మధ్యాహ్నం పాఠశాలలో దేశభక్తి పాటల పోటీలు కూడా ఉంటాయన్నారు. యూనిఫాంలో 8 గం.ల వరకు విద్యార్థులందరు పాఠశాల వద్దకు చేరుకోవాలని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడంలో నిర్లక్ష్యం తగదు

-బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్

మహ్మదాబాద్,ఆగస్టు 09 ప్రభాతవార్త : ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం తగదని హాస్టల్‌లో పని చేసే వార్డెన్ తాను ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ అన్నారు. మంగళవారం వివిధ పత్రికల్లో ఎస్సీ హాస్టల్‌లో నాణ్యమైన భోజనం అందించడం లేదని మెను పాటించడం లేదనే కథనాలు రావడంతో మహ్మదాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. అనంతరం విద్యార్థులు వార్డెన్‌తో మాట్లాడారు. ఆదివారం హాస్టల్లో గ్యాస్ సిలిండర్ అయిపోవడంతో విద్యార్థులకు దాబాలో తినిపించడం ఏంటని అన్నారు. మెనూ పాటించకుండా విద్యార్థులకు ఆహారం అందిస్తున్నట్లు విద్యార్థులు వాపోయారు. ఎవరైనా భోజనం బాగుండదని చెబితే వార్డెన్ బెదిరిస్తాడని అన్నారు. అలాగే హాస్టల్‌లో రాత్రి సమయంలో ఎవరు ఉండరని పిల్లలు మాత్రమే ఉంటారని చెప్పడంతో వాచ్‌మెన్ నైట్ డ్యూటీ ఉండేవాళ్లు లేరని జిల్లా అధికారులకు తెలిపినా ఇవ్వడం లేదంటూ వార్డెన్ సమాధానమిచ్చాడు. అనంతరం బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఖర్చు చేస్తూ నాణ్యమైన ఆహారం అందించాలని సూచిస్తున్నా అధికారుల పర్యవేక్షణ కరువై నాణ్యమైన భోజనం అందడం లేదంటూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పోషకాహారం అందించకుంటే బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాడతామని హెచ్చరించారు. వార్డెన్ తీరు మార్చుకోవాలని పప్పు, బియ్యం, సిలిండర్‌లు రూమ్‌లో పెట్టి తాళం వేసుకుని జిల్లాలో ఉంటే ఇక్కడ అవసరం ఉన్నప్పుడు పిల్లలకు ఏం చేసి పెట్టాలని వార్డెన్‌ను ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకునే బాధ్యత వార్డెన్‌పై ఉందని ఉన్నతాధికారులు హాస్టల్‌ను సందర్శించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మహెందర్, చెన్నయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు అండగా..ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ,ఆగస్టు09,ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అండగా నిలిచారు. వెల్దండ మండల పరిధిలోని పల్గుతాండకు చెందిన విద్యార్థిని మూడావత్ పద్మ ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పద్మ నిరుపేద కుటుంబానికి చెందినది కావడంతో తన చదువుకు అండగా నిలుస్తూ రూ.25వేలను అందించారు. భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. వెల్దండ మండల కేంద్రానికి చెందిన నర్సింహ్మ కిడ్ని సమస్యలతో బాధపడుతూ నవీన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ రాఘవేందర్‌రెడ్డి నర్సింహ్మను పరామర్శించి వ్యక్తిగతంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో రమేష్‌నాయక్, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, మల్లేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

మొహరం సందర్భంగా షర్బత్ పంపిణీ

రాజాపూర్,ఆగస్టు 09 ప్రభాతవార్త : మొహరం పర్వదినం సందర్భంగా అభిమన్యు యువసేన ఆధ్వర్యంల రాజాపూర్ మండల కేంద్రంలో షర్బత్ పంపిణీ చేశారు. త్యాగ నిరతికి ప్రతీకగా జరుపుకునే పండగ, జాతి, కుల మతాలకతీతంగా జరుపుకునే పండగ మొహరం. ఈ పండగ సందర్భంగా ప్రజలకు ఉచిత షర్బత్ పంపిణీ కార్యక్రమంలో కో ఆప్షన్ బేగ్ అల్తాఫ్ బేగ్, ఎఎంసి డైరెక్టర్ దేవేందర్, టిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాచమల్ల యాదగిరి, మండల నాయకులు వినయ్‌కుమార్, నజీమ్, కొంగళ్ల శ్రీను, పాలకొండ నవీన్, మైనార్టీ నాయకులు ఖాజాబేగ్, జహంగీర్, అషు, సలీం, జాబేర్, టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గత చరిత్ర తెలియకుంటే ప్రస్తుత తరాలకు నేటి చరిత్ర అర్థం కాదు..

ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి.. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి

జెండాలు పంపిణీ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

నృత్యం చేస్తున్న విద్యార్థులు

వనపర్తి ప్రతినిధి,ఆగష్టు 09 ప్రభాతవార్త: స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి . ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారు వారు అందరి స్ఫూర్తి వల్లే భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం జరిగిందని స్వాతంత్ర్యం విలువ ప్రస్తుత తరానికి తెలియజేయాల్సిన అవసరం, ఆవశ్యకత ప్రతి ఒక్కరి పై ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు . మంగళవారం నూతన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ప్రారంభించారు . ఈ సందర్భంగా 450 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు మంత్రికి స్వాగం పలికారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరిలో జాతీయం భావం పెంపొందేలా స్వతంత్ర వజ్రోత్సవాలను ఇంటింటా పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు . ఎందరో మహానాభావుల త్యాగఫలం మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన గుర్తు చేశారు . కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మెన్ సాయిచంద్, ఎస్పీ రంజన్ రతన్ కుమార్, జేసీ వేణుగోపాల్, అదనపు జేసీ ఆశీశ్ సంగ్వాన్ తదితరులు ఉన్నారు .

450 మీటర్ల భారీ జాతీయ జెండాను ఊరేగిస్తున్న విద్యార్థులు

మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది..

-యువజన కాంగ్రెస్ జాతీయ కన్వీనర్ నర్సింహ యాదవ్

మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ జాతీయ కన్వీనర్ నర్సింహ యాదవ్

జడ్చర్ల,ఆగస్టు 09 ప్రభాతవార్త : మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి దారుణంగా దిగజారిందని యువజన కాంగ్రెస్ జాతీయ కన్వీనర్ నర్సింహ యాదవ్ అన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్ 62వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ జాతీయ కన్వీనర్ నర్సింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం వినియోగించే పాలు, పెరుగు ఇతర నిత్యావసర సరుకులపై జీఎస్టీ వేయడం, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి నిరుపేదల బతుకులను బిజెపి ప్రభుత్వం దుర్భరం చేసిందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం భారతదేశ చరిత్రలోనే అత్యధిక నిరుద్యోగితను పెంచిన ఘనతను సొంతం చేసుకుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం చేసిన మోసంతో అర్హులైన యువత ఎప్పుడులేని విధంగా రికార్డు స్థాయిలో దేశం విడిచి ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వలస వెళ్లవలసి వచ్చిందన్నారు. అంతేకాక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో పాటు, లక్షల కోట్ల రూపాయలను అప్పులు తీసుకున్న బడాబాబుల రుణాలు మాఫీ చేయడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమై భారతదేశం మరో శ్రీలంకగా మారే రోజులు దాపురించాయన్నారు. దేశంకోసం ప్రాణాలర్పించిన కుటుంబంలోని సోనియాగాంధి, రాహుల్‌గాంధీలను ఈడి విచారణ పేరుతో ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలన అంతమొందించడానికి యువజన కాంగ్రెస్ నడుం బిగించిందని దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి యువజన కాంగ్రెస్ ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల మండల అధ్యక్షులు రఘుయాదవ్, వెంకట్‌నాయక్, కార్యదర్శి మల్లికార్జున్, వంశీ, రాఘవేందర్, రఘు, శ్రీను, దత్తు, మల్లేష్, నవీన్, రమేష్, శ్రీరామ్, గోపి, రమేష్‌గౌడ్, శ్రీకాంత్, రవినాయక్ పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం...

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత... - ఎంపీ పోతుగంటి రాములు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

వంగూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసమే నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. మంగళవారం వంగూరు మండలంలోని పోల్కంపల్లి, గాజర గ్రామాలకు చెందిన సాల్వాది శివకుమార్‌కు రూ.60వేలు, మల్లేష్‌కు రూ.47,500ల చెక్కులను బాధితులకు అందించారు. అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గ కొంత మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా సమస్యలతో కొట్టుమిట్టాడవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కార్యకర్తలు ఎంతో కృషి చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో చైతన్యం కల్పించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రైతులకు వ్యవసాయ సాగు కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏఓ, సింగిల్‌విండో కార్యాలయాల్లో ఎరువులు, విత్తనాలను సకాలంలో అందించి దేశాభివృద్ధికి తోడ్పాటు వేయడం జరుగుతుందన్నారు. రైతన్న వ్యవసాయ సాగుకు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఎకరాకు రూ.6వేల పెట్టుబడి సహాయాన్ని అందించి రైతన్నకు ఆసరాగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకోవడానికి రైతు భీమా పథకం ద్వారా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించి ఆ కుటుంబానికి టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రేణయ్యగౌడ్, సాల్వాది అశోక్ తదితరులు ఉన్నారు.

భారత స్వాతంత్ర్య కీర్తిని దశ, దిశల చాటుదాం...

-టీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాంపల్లి దేవా

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

వంగూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త: భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో ప్రగతి ప్రయాణం కొనసాగించాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను నిర్వహించాలని వంగూరు మండల టీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాంపల్లి దేవా తెలిపారు. వంగూరు మండలం డిండిచింతపల్లి గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదీన తప్పకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసిభారత ఖ్యాతిని సగర్వంగా చాటి చెప్పాలని ఆయన సూచించారు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్నామని, అనాటి మహానీయులు బ్రిటిష్ పాలకుల చేతిలో నలిగిపోతున్న భారత ప్రజానీకాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పుట్టిన దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొని రావడానికి ఎంతో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించి ప్రపంచంలోనే భారత జాతి ఖ్యాతిని వెలుగొందించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, ఎంపీటీసీ సాయిలు, డీటీ సర్పంచ్ రసూల్, నాయకులు రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లేష్, శ్రీశైలం, శ్రీను, మల్లయ్య, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

తెరుచుకున్న సరళాసాగర్ సైఫన్లు...

పెద్ద ఎత్తున వస్తున్న వరద నీరు..ఆత్మకూర్, మదనపురం మధ్యలో 2 గంటల పాటు నిలిచిపోయిన వాహనాలు..

తెరుచుకున్న సరళా సాగర్ సైఫన్లు

బ్రిడ్జి దగ్గర ప్రయాణికులకు సూచనలు చేస్తున్న తహసిల్దార్ నరేందర్, పోలీస్ సిబ్బంది

మదనపురం,ఆగష్టు 09 ప్రభాతవార్త: ఆసియా ఖండంలోనే ఆటోమెటిక్ సైఫన్ సిస్టమ్ కలిగిన సరళా సాగర్ ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వర్షం నీరు వచ్చి చేరడంతో మంగళవారం రెండు ఉడ్ సైఫన్లు తెరుచుకున్నాయి . మండలంలోని శంకరంపేట గ్రామంలో ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు వరద నీటితో నిండుకున్నది . పెద్ద వాగు నుండి జలాశయంలోకి వరద నీరు వచ్చి చేరడంతో సైఫన్లు తెరుచుకున్నాయని తహసిల్దార్ నరేందర్ తెలిపారు . మదనాపురం రైల్వే గేటు సమీపంలో ఉన్న ఊకచెట్టు వాగు పై పెద్ద ఎత్తున్న వరద నీళ్లు రావడంతో సమీపంలో ఉన్న బ్రిడ్జిపై వరద ప్రభావం ఎక్కువగా రావడం వల్ల ఆత్మకూరు మదనాపురం మధ్యలో రాకపోకలకు రెండు గంటల పాటు అంతరాయం ఏర్పడింది . వరద ఉధృతి ఎక్కువ కావడంతో తహసిల్దార్ నరేందర్, పోలీసులు వాగు దగ్గర ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు .

త్యాగానికి ప్రతీక మొహరం-మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 09 ప్రభాతవార్త : ముస్లిం సోదరులు పాటించే మొహరం త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పాత పాలమూరులో ఇమామియా హుసేన్ పీర్ల ఊరేగింపులో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. విశ్వాసం, నమ్మకం కోసం మహ్మద్ ప్రవక్త మనువడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసి బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహరం ప్రత్యేక అని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇస్లాంలో ముఖ్యమైన మానవ తావాదాన్ని ప్రతిబింబించే మొహరం స్ఫూర్తిని అనుకరిద్దామని అన్నారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికి స్ఫూర్తి నింపుతాయని తెలిపారు.

ఘనంగా అమరచింతలో మొహరం వేడుకలు..

అమరచింత,ఆగష్టు 09 ప్రభాతవార్త: గత 10 రోజులుగా పీర్ల మసీద్ లో కొలువు దీరిన పీర్లు మంగళవారం చివరి రోజున అమరచింత పెద్ద మసీద్ లో భక్తులు భారీగా తరలి వచ్చి పీర్లకు దట్టీలు, కొబ్బరి కాయలు, బెల్లంతో తయారు చేసిన మాలిజ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు . మొహరం నిమజ్జనం సందర్భంగా యువకులు కొలాటం, బొడ్డెమ్మలు పీర్ల ముందు ఆడుతూ పాడుతూ అమరచింతలో ఊరేగింపు కొనసాగింది . పీర్ల పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆత్మకూర్ సిఐ కె ఎస్ రత్నం, స్థానిక ఎస్ఐ జయన్న భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు . పీర్లను చివరి రోజున వివిధ రాజకీయ పార్టీల నాయకులు దర్శించుకొని దట్టీలు సమర్పించారు .

ఇదేనా బంగారు తెలంగాణ..?

వెల్దండ, ఆగస్టు 09, ప్రభాతవార్త: కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా లూటీ చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూడావత్ మోతిలాల్‌నాయక్ పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ మోసపూరిత మాటలతో కాలయాపన చేస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వీఆర్ఎ, వీఆర్ఓలను ఇతర సంస్థల్లో విలీనం చేసి గ్రామీణాభివృద్ధిని రూపుమాపే దిశగా టీఆర్ఎస్ ప్రభుత్వం పన